## దవాఖానల్లో సేవల వివరాలు ప్రదర్శించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : ప్రైవేట్ దవాఖానల్లో అందిస్తున్న సేవల వివరాలను ప్రదర్శించాలని డీఎంహెచ్‌వో రవి రాథోడ్ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల వద్ద నుంచి తీసుకుంటున్న ఫీజులు, టెస్ట్‌ల ధరలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని సూచించారు. అలాగే, దవాఖానలో ప్రాక్టీస్ చేసే డాక్టర్ల వివరాలతోపాటు వారి సర్టిఫికెట్లు కూడా ప్రదర్శించాలన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, అనిల్, రాకేశ్ పాల్గొన్నారు.

## మానుకోటలో డెంగీ కేసు నమోదు


కాలనీలో వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : మానుకోట మున్సిపల్ పరిధి గుమ్ముడూరు ఏరియాలో ఒక డెంగీ కేసు నమోదైనట్లు డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గుమ్ముడూరు ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం కాలనీలో రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజేందర్, విజయ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్ఈగా శ్రీనివాస్‌చారికి అదనపు బాధ్యతలు

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌చారికి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈగా(విద్యుత్ సూపరిండెంటెంట్‌గా) అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలో జిల్లా ఎస్ఈగా పనిచేసిన జీ నరేష్ ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికాడు. దీంతో ఆయన స్థానంలో జిల్లా ఎస్ఈగా శ్రీనివాస్‌చారికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## ఆయిల్ పామ్ సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి


తోటలను పరిశీలిస్తున్న మానస

తొర్రూరు, జూన్ 20 : అయిల్ పామ్ సాగులో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించాలని హార్టికల్చర్ అధికారి మానస రైతులకు సూచించారు. శుక్రవారం ఆమె మండలంలోని అమ్మాపురం, ఖానాపురం గ్రామాల్లో ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పంట గెల దశలో ఉన్నందున తగినంత నీటి పంపిణీతో నియమిత ఎరువులు వాడాలన్నారు. వ్యవసాయ శాఖ సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. పంటలో ఎలుకల నివారణకు చర్య లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

## గురుకులంలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

తొర్రూరు, జూన్ 20 : మండలంలోని నాంచారిమడూర్ గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే బీసీ గురుకుల(పురుషులు) డిగ్రీ కళాశాలల్లో 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ఏ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలేజీ కేయూ అనుబంధంగా పనిచేస్తోందని, బీఎస్సీ, బీకాం(కంప్యూటర్), బీబీఏ, బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 24లోపు కళాశాలలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 99894 18015, 83280 27753, 96766 60527, 95029 46361, 98665 85983, సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్య ప్రవీణ్**, S/o: **హేమ**, **వయస్సు** : 24సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : 4-166, సోమ్లతండ, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : గ్రామ పంచాయితి సోమ్లతండ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మరియు జిల్లా పరిషత్ మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల ఎల్లంపేట రెవిన్యూ పరిధి సోమ్లతండ గ్రామ పంచాయితి డోర్ నెం. 4-166 (Assessment No. 1256)కి సంబంధించిన R.C.C. కప్పుగల గృహ నిర్మిత విస్తీర్ణం 733.46 చ॥ఫీట్లు, గృహముతో సహా మొత్తం స్థల విస్తీర్ణము 159.44 చ॥గ॥లు, సమము 133.31 చ॥మీ॥లు. ఇట్టి గృహము 30 సం॥లుగా సోమ్ల తండ గ్రామ కంఠంలో కలదు. **డాక్యుమెంట్ నెం. 5621/2025**, గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు**: దాత స్థలము & 10 ఫీట్ల స్వంత దారి – జి.పి. రోడ్డు, **పడమర**: భూక్య వెంకన్న గృహము, **ఉత్తరం** : దాత స్థలము, **దక్షిణం** : దాత స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

**CHANGE OF NAME**

I MOODIKE LAVANYA W/O MOODIKE SAMMAIAH(Late) R/o H.No. 9-65/2, Dubbapally, Chelpur(V), Ghanpur(M), Jayashankar Bhupalpally District, TG. I Declare that Myself MOODIKE LAVANYA alias MOODIKA LAVANYA is the one and the same person. for all future purposes.

**DOCUMENT MISSING**

I, MASHETTI PADMA W/O MASHETTI SURYA NARAYANA, R/o H.No.2-72, Chinnamadur village, of Devaruppula Mandal, Jangaon District, My OriginalSale Deed, vide document No.358/1998, dated 27-02-1998 SRO, Jangaon is lost. While travelling on 16-06-2025 Bus Journey from my village To Devaruppula. So can found it Please Call 9553999669.

**BUSINESS OFFER**

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# బోనస్ కోసం ఎదురుచూపులు

- రెండు నెలలు అయినా అందని డబ్బులు
- రూ.67.23 కోట్లు చెల్లించాల్సిన ప్రభుత్వం
- పెట్టుబడికి అందక అన్నదాతల ఇబ్బందులు


కొనుగోలు కేంద్రంలో ఎగుమతి అవుతున్న ధాన్యం బస్తాలు(ఫైల్)

కేసముద్రం, జూన్ 20 : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకొని రెండు నెలలు కావస్తున్నా బోనస్ అందించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే మద్దతు ధరకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తామని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 239 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇందులో కొనుగోళ్లు రోజుల తరబడి ఆలస్యమైనా, మిల్లర్లు తేమ, నాణ్యత లేదనే సాకుతో తరుగు వేసినా బోనస్ కోసం రైతులు తమ ధాన్యాన్ని అక్కడే విక్రయించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మద్దతు ధరను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. దీంతో బోనస్ కోసం ఆశ పడిన రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. జిల్లాలో 1,34,467 టన్నుల ధాన్యాన్ని 37196 మంది రైతుల నుంచి సేకరించారు. వీటికి సంబంధించిన బోనస్ డబ్బులు సుమారు రూ.67.23 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలంలో బోనస్ అందించడంతో రైతులు యాసంగిలో కూడా సన్న రకం ధాన్యం సాగుకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రభుత్వం పీఏసీఎస్‌ల ద్వారా 162, ఐకేపీ-61, జీసీసీ - 12, మెప్మా-1, డీహెచ్ఎస్‌వో ద్వారా 3 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో గన్ని సంచుల కొరత, కూలీల సమస్య, లారీలు రాక ఎగుమతులు కాకపోవడం, మరో వైపు వరుణుడు సహకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంత కష్టపడ్డా రైతులకు డబ్బులైనా సకాలంలో జమ అవుతాయనుకుంటే నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో 37,196 మంది రైతుల నుంచి 1,34,467 టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే మద్దతు ధర డబ్బులు వారం రోజులకు బ్యాంకులో జమ కాగా, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని చెప్పిన బోనస్ నేటికీ జమ కాలేదు. జిల్లాలోని ధాన్యం రైతులకు ప్రభుత్వం బోనస్ రూపంలో రూ.67,23,35,000 చెల్లించాల్సి ఉంది. వానకాలం సాగు ప్రారంభమైనప్పటికీ యాసంగి డబ్బులు ఇంకా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఖాతాలో జమఅవుతాయా అని ఎదురు చూస్తున్నారు.

### రేపు మాపు అంటున్నారు



రెండు నెలల క్రితం 38 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకున్నా. రెండు నెలల్లో డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేస్తమని చెప్పి, ఇప్పటికీ వెయ్యలేదు. అధికారులను అడిగితే రేపు మాపు అంటున్నారు. బోనస్ డబ్బులు ఇస్తారా..? ఇవ్వరా? అనే అనుమానం వస్తోంది. మార్కెట్‌లో సన్న రకం ధాన్యానికి రూ.2300 ఉన్నప్పటికీ బోనస్ కోసం ఆశ పడి, ఎంత కష్టమైనా కొనుగోలు కేంద్రానికే ధాన్యం తీసుకెళ్లాం. అక్కడ తేమ శాతం తగ్గించి, తూర్పార పట్టినం, వానలు కొట్టినా, లారీలు రాకపోయినా బోనస్ వస్తుందనే ఆశతో ఎన్నో ఇబ్బందులు భరించాం. అయినా ఇంత వరకు బోనస్ రాలేదు. ఇప్పటికైనా బోనస్ వెంటనే అందించాలి.

– కంచ కట్టయ్య, ఉప్పరపల్లి రైతు

## వివాహిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు

డోర్నకల్, జూన్ 20 : వివాహిత ఫిర్యాదు మేరకు భర్త, అత్తామామలపై డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. సీఐ భూక్యా రాజేశ్ కథనం ప్రకారం.. భూపాల పల్లికి చెందిన బోడ హర్షిత్ డోర్నకల్ మున్సిపాలిటీ పరిధి రాజు తండాకు చెందిన స్వప్నను నెల రోజులు క్రితం వివాహం చేసుకున్నాడు. అయితే, హర్షిత్ మరో మహిళ సాయి ప్రియతో ఫోన్‌లో మాట్లాడుతుండగా అనుమానం వ్యక్తం చేసి అత్తమామలకు చెప్పింది. వారు కూడా కొడుకుకు సపోర్టు చేయడంతో పాటు స్వప్నను అదనంగా కట్నం తేవాలని వేధింపులకు గురి చేశారు. కాగా, సాయి ప్రియను కూడా హర్షిత్ వివాహం చేసుకున్న విషయం స్వప్నకు తెలియడంతో ఆమె భర్త హర్షిత్, అత్త పద్మ, మామ హరిపై ఫిర్యాదు చేసింది. కాగా, స్వప్న బంధువులు భూపాలపల్లికి వెళ్లి సాయిప్రియపై దాడి చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు స్వప్న బంధువులపై కూడా కేసు నమోదు చేశారు.

## దాడి ఘటనలో ఇద్దరిపై..

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదైంది. టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. రజాలిపేటకు చెందిన గీత కార్మికుడు బంటు కృష్ణతో ఈ నెల 18న పట్టణంలోని మంగళికాలనీ ఏరియాలో కట్ల తేజ్, మణికంఠ అనే ఇద్దరు కల్లు పోయమని గొడవకు దిగారు. బూతులు తిడుతూ అతడిపై దాడి చేశారు. కృష్ణ ఫిర్యాదు మేరకు కట్ల తేజ్, మణికంఠపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



బాలుడికి వీల్‌చైర్ అందజేస్తున్న జగదీశ్, పవన్

## దివ్యాంగ బాలుడికి చేయూత

బయ్యారం, జూన్ 20 : దివ్యాంగ బాలుడికి చేయూతనిచ్చారు. మండలంలోని టేకులగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడైన జశ్వంత్ నేలపై పాకుకుంటూ రోజు పాఠశాలకు వెళ్లేవాడు. అది చూసి చలించిన మిర్యాల పెంట ఎంఎల్‌హెచ్‌పీ వైద్యుడు పవన్ హోప్ స్టెప్ ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ ఏర్పాటు చేసి, మానుకోట ఏరియా దవాఖాన వైద్యుడు (ఆర్ఎంవో) జగదీశ్ చేతుల మీదుగా దివ్యాంగుడికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్, సభ్యులు శ్రీను, శ్రీకాంత్, జోత్స్న పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : పట్టణ కేంద్రంలోని ఎస్‌వీఎం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా కట్కూరి ప్రసాద్, కోకన్వీనర్‌గా జిన్నా లచ్చయ్య, పూర్ణ, మహేందర్, సభ్యులుగా మంద విక్రం, శ్రీరాములు, ప్రేమ్‌సాగర్, గండమల రోశయ్య, శ్రీనివాస్, సుధీర్ ఎన్నికయ్యారు.


కారు తనిఖీ చేస్తున్న పోలీసులు

## నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు

చిన్నగూడూరు, జూన్ 20 : నిషేధిత వస్తువులు విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. చిన్నగూడూరు-మహబూబాబాద్ రహదారిపై శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బోనస్ అంతా బోగసేనా..?

- మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ఇనుగుర్తి, జూన్ 20 : ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 ఇచ్చే బోనస్ కూడా బోగస్‌గా మర్చిందని బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో యాసంగి ధాన్యం అమ్మి నెలలు గడుస్తున్నా రైతులకు బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు, అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ మొండి చేయి చూపిస్తోందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని జూటామాటలు చెప్పి తప్పించుకుంటుందన్నారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెటుకొని రైతు భరోసా ఇస్తున్నారని, గత మూడు సీజన్ల పైసలు ఇచ్చిన తర్వాతే ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. లేకుంటే ప్రజలు, రైతులు కర్రుకాల్చి వాతపెట్టుతారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేసీఆర్ హయంలో విత్తనాలు వేయడానికి ముందే రైతులకు రైతుబంధు కింద పంటసాయం అందించేవారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఓట్లు అడగడానికి మాత్రమే రైతు భరోసా ఇస్తున్నదని ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో పంట రుణం తీసుకున్న రైతులకు సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సూచన మేరకు మండల కేంద్రంలో ఈ నెల 25న బీఆర్ఎస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్లు దీకొండ వెంకన్న, గుండా వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఎంపీటీసీలు పింగిళి రజితాశ్రీనివాస్, మాలోత్ మంజులా మంగ్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ నరేందర్, బూర రజినీకాంత్, గోపందాసు కృష్ణ, వాంకుడోత్ రవి, కొమ్మనబోయిన మహేందర్ పాల్గొన్నారు.

# పెరుమాండ్ల సంకీసలో కరెంట్ కోతలు

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

డోర్నకల్ , జూన్ 20 : పెరుమాండ్ల సంకీస గ్రామంలో కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ నిలిపి వేస్తున్నారు. సబ్ స్టేషన్‌కు ఫోన్ చేసి అడిగితే రిపేర్ చేస్తున్నామని సమాధానం చెబుతున్నారు. వారం రోజులుగా కరెంటును రోజుకు పది సార్లు కట్ చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో కూడా కరెంట్ కోత పెట్టడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఎప్పుడు పోతుందో.. ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేసవిలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించకపోవడంతో చిన్న గాలి వర్షం వచ్చినా కరెంట్ ట్రిప్ అవుతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## పీఆర్ మినిస్టీరియల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, జూన 20 : తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎండీ ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారిగా పుల్లూరు నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రాయల కృష్ణ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎండీ యాకూబ్ జానీ, విక్రమ్ రెడ్డి, ప్రభాత్, స్టేట్ కౌన్సిలర్‌గా విజయ్ మోహన్, శ్రీరామ్, కమిటీ మెంబర్‌గా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## ఫీజుల దోపిడీ అరికట్టాలి

డోర్నకల్ , జూన్ 20 : ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు గుగులోత్ సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంఈవో అంగోత్ లక్ష్మాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, సురేశ్, నవీన్, ఈశ్వర్, కల్యాణ్, రామ్‌చరణ్, వినయ్, తరుణ్ పాల్గొన్నారు.


ప్రీ స్కూల్ డే కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

## చిన్నారులకు అక్షరాభ్యాసం

కురవి, జూన్ 20 : మండలంలోని నల్లెల్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాసం చేయించారు. కాంపెల్లి వీరన్న-వెంకటలక్ష్మి దంపతులు పౌష్టికాహారం అందించారు. అనంతరం ప్రీస్కూల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. డోర్నకల్ సీడీపీవో లక్ష్మి, కాంపల్లి సూపర్‌వైజర్ రమణ, అంగన్‌వాడీ టీచర్లు ఉపేంద్రమ్మ, అనసూయ, సుభద్ర, ఆయాలు పాల్గొన్నారు.

## తోడేటి కొమురయ్యకు సన్మానం

గార్ల, జూన్ 20 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తోడేటి కొమురయ్యను శుక్రవారం ఖమ్మం జిల్లా సీపీఐ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల కొమరయ్యకు వందేళ్లు నిండాయి. దీంతో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జితేందర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు క్లైమెంట్ తాటి వెంకటేశ్వరరావు, తోట రామాజంనేయులు పాల్గొన్నారు.

# గార్ల పెద్ద చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి



ధర్నా చేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

గార్ల, జూన్ 20 : గార్ల పెద్ద చెరువులో కబ్జాకు గురైన భూమిని వెలికి తీసి, హద్దులు, ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సీపీఎం, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శారదకు వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 766లో కబ్జాకు గురైన భూమి వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, కబ్జాదారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి, సీపీఐ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎస్సై వీరన్న


ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీరన్న

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : జిల్లా కేంద్రంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా విధులు నిర్వర్తించి, ఉద్యోగోన్నతితో ఎస్సైగా వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ అయిన బోడ వీరన్న శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వీరన్నను ఎస్పీ అభినందించారు.


సీఐ మహేందర్‌రెడ్డికి పూలమొక్క అందజేస్తున్న దైద వెంకన్న

## భూగర్భ జలాలను కాపాడుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : అడుగంటి పోతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని హరితమిత్ర అవార్డు గ్రహీత, ప్రజా హృదయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దైద వెంకన్న అన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టౌన్ సీఐ మహేందర్‌రెడ్డిని ఆయన శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

కేసముద్రం, జూన్ 20 : మహిళలు స్వశక్తితో ఎదగాలని, ఇందుకోసం ఆర్థికంగా చేయుత అందిస్తున్నామని డీఆర్డీవో పీడీ మధుసూదనరాజు అన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సమాఖ్య భవనంలో మహిళలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ అధికారి మరియన్న, డీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్, డీపీఎం నళిని, ఏపీఎం రాజీవ్, సిబ్బంది అమృత, సోఫియా, ఉమ, వెంకటనారాయణ, శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.


రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న సక్రుబాయి

## సేంద్రియ ఎరువులతోనే పండించాలి

ఇనుగుర్తి, జూన్ 20 : సేంద్రియ ఎరువులతోనే రైతులు పంటలు పండించాలని జీవన ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రుబాయి సూచించారు. మండలంలోని అయ్యగారిపల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువులతో పండించిన పంటల వల్ల కలిగే లాభాలను వివరించి, వారికి ఉచితంగా చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతులు మామిడి కిరణ్, మలిశెట్టి సోమయ్య, హీర్యా నాయక్, వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగయ్య

## సంక్షోభంలో వ్యవసాయ రంగం

మహబూబాబాద్ రూరల్, జూన్ 20 : దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కలిసి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చల రంగయ్య ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రథమ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో పాలకులు కార్పొరేట్, పెట్టుబడిదారుల చేతిలో కీలు బొమ్మలుగా మారి రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా రైతులకు మద్దతు ధరలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాయం చిన్న చంద్రన్న, కొత్తపల్లి రవి, వీరన్న, సత్యం, యాకయ్య, ఎల్లయ్య, రమేశ్, పాపయ్య పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఎంపీడీవో తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న రామారావు

చిన్నగూడూరు, జూన్ 20 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీడీవో రామారావు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుశాతం, మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. నూతనంగా మంజూరైన ఇంటర్ ఎంఎల్‌టీ కోర్సులో అడ్మిషన్లు పొందేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో లలిత సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాగులు పంపిణీ చేస్తున్న దాత లక్ష్మీనారాయణ

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మరిపెడ, జూన్ 20 : పురపాలక సంఘం పరిధిలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం దాత లక్ష్మీనారాయణ సహకారంతో బ్యాగులను పంపిణీ చేసినట్లు హెచ్ఎం గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సీతారాంపురం కాంప్లెక్స్ హెచ్ఎం రామచంద్రు పాల్గొని మాట్లాడారు. దాతలు స్పందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు జీ మంగీలాల్, లింగాల మహేశ్ గౌడ్, కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్, సారిక పాల్గొన్నారు.